శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## హనుమంతసేవ వాహనంపైన ఆత్మారామస్వామివారు



**సంగం జూన్ 2 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెంగ్రామంలో శ్రీ సీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు హనుమంతసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని వివిధ రకాల పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. గున్నంరెడ్డి మీనమ్మ స్పెసిఫిక్ ఎండోమెంట్, ఇందుపూరు రాఘవరెడ్డి అండ్ బ్రదర్స్, మంగళపూడి బ్రదర్స్ ఉభయకర్తలుగా వ్యవహరించారు. బ్రాహ్మణకాక వారిచే కోలాటం ఏర్పాటు చేశారు.

## బాణా సంచా పేలుడులో వ్యక్తి మృతి

**చేజర్ల, జూన్2ప్రభాతవార్త:** చేజర్ల మండలం మాముడూరులో బాణా సంచా తయారుచేస్తూ పేలుడు సంభవించిన సంఘటన లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండి శివ(30) శుక్రవారం మృతిచెందాడు. మాముడూరులో ఇటీవల జరిగిన బాణా సంచా తయారీ పేలుడుకు సంబంధించి ఆరుమంది కూలీలకు గాయాలైన విషయం విదితమే.

వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్సకై నెల్లూరు తర లించగా మరో ముగ్గురు ఆత్మకూరు లో చికిత్స పొందుతున్నారు. నెల్లూరులో చికిత్స పొందుతున్న వారిలో బండి శివ మృతిచెందాడు. మిగిలిన ఇరువురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు .వీరి పరిస్థితి కూడా ఆశాజనకంగా లేనట్లు తెలుస్తోంది.

## సోమశిల హైలెవల్ కెనాల్ ఫేస్-2 పనులు వేగవంతం చేయాలి



**మర్రిపాడు, జూన్2ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న సోమశిల హైలెవల్ కెనాల్ ఫేస్-2 పనులను వేగవంతం చేయాలని గుత్తేదారులను జిల్లా కలెక్టర్ ఎం.హరినాయణన్ ఆదేశించారు. మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి, కంపసముద్రం గ్రామాల్లో జరుగుతున్న ఫేస్-2 హైలెవల్ కెనాల్ పనులను ఆయన పరిశీలించి ముంపు బాధిత రైతులతో మాట్లాడారు. ఆత్మకూరు ఆర్డిఒ ఎం.కరుణ కు మారితో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడుతూ మర్రిపాడు మండలంలో సాగు, తాగునీరు అందించాలనే ఉద్దేశంతో సోమశిల జలాశయం నుంచి హైలెవల్ కెనాల్ ఫేస్-1, ఫేస్-2 పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈసందర్భంగా పడమటి నాయుడుపల్లి, కంపసముద్రం గ్రామాల్లో బాలెన్సింగ్ రిజర్వాయర్లను ఏర్పాటు చేశారన్నారు. ఈ నిర్మాణాల కొరకు గ్రామంలోని రైతుల భూములను తీసుకున్నారన్నారు. రైతులకు సంబంధించిన భూపరిహారం, ముంపు బాధిత రైతులకు పునరావాస సౌకర్యాలు , రెవెన్యూ పరమైన కొన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోపాటు తమకు వినతిపత్రం అందజేశారన్నారు. ఇందులో భాగంగా తాము క్షేత్ర పర్యటన చేశామన్నారు. పిఎన్‌పల్లి, కంపసముద్రం గ్రామాల్లో వీలైనంత త్వరలో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గుత్తేదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. పిఎన్‌పల్లి , కంపసముద్రం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ముంపు రైతుల సమస్యలను కలెక్టర్ అడిగి తెలు సుకున్నారు. ఈయన వెంట జెసి కూర్మానాథ్, మర్రిపాడు తహసిల్దార్ ఆనందరావ్ , ఇన్‌చార్జ్ ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్ , హైలెవల్ కెనాల్ ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు .

## సోమశిల జలాశయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



**అనంతసాగరం,, జూన్2ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దశరథరామిరెడ్డితో నీటి గణాంకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నీటి నిల్వ, విడుదలవుతున్న నీరు తదితర విషయాలపై ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో చర్చించారు. జలాశయం దిగువన ఆఫ్రాన్ అభివృద్ధి పనులపై ఆరా తీశారు. దీనిపై ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్పందిస్తూ త్వరలోనే అభివృద్ధి పనులను పునః ప్రారంభిస్తామన్నారు. ఈయన వెంట సెక్షన్ ఇంజనీర్ వెంకటరమణారెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్, డివిజన్ ఇంజనీర్ రవీంద్రబాబు, జెఇఇలు రామ్మోహన్‌రెడ్డి, నిఖిల్ సోమశిల ఎస్ఐ భోజ్యానాయక్ , ప్రాజెక్ట్ సిబ్బంది ఉప్పలపాటి రామయ్య నాయుడమ్మ తదితరులు పాల్గొన్నారు .

## వ్యక్తిగత పరిశ్రమల ప్రారంభానికి రుణ సదుపాయం

**నెల్లూరు కార్పొరేషన్, జూన్2, ప్రభాతవార్త** అర్హత కలిగిన ప్రతి స్వయం సహాయక మహిళా సభ్యురాలికి వ్యక్తిగత పరిశ్రమలు ప్రారంభించడానికి కనీసం 2లక్షలు నుండి 10లక్షల వరకు బ్యాంక్‌ల ద్వాల తక్కువ వడ్డీతో రుణసదుపాయం కల్పించడం జరిగిందని డిఆర్డిఏపిడి కెవి సాంబశివారెడ్డి తెలియ జేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వైఎస్ఆర్ క్రాంతి పదం నెల్లూరు జిల్లాడిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం సీఈవో సర్ఫ విజయవాడ వారి ఆదేశాల మేరకు పిడి ఆధ్వర్యంలో ఆర్థికలీడ్ ఎంటర్ప్రైజెస్ పై బ్యాంకర్లకు ఏరియా కోఆపరేటర్లకు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లకు శిక్షణ ,అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో మండలానికి 25యూనిట్లు వంతునలాలు మొత్తం 925యూనిట్లు ప్రారంభించాలని ప్రాజెక్టు సిబ్బందికి లక్ష్యాన్ని నిర్ధేశించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ సిబ్బంది, ఏపీడి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత



**ఆత్మకూరు, జూన్2ప్రభాతవార్త:** నెల్లూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10మ ంది దివ్యాంగులకు 10లక్షలు విలువచేసే మోటరైజ్డ్ త్రిచక్ర వాహనాలను అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.అక్బర్ కలిసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వికలాంగులజీవన ప్రమాణాలు మెరుగుపరచి వారికి దైనందిక జీవితంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ మోటారు వాహనాలను అందిస్తుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి 10మంది దివ్యాంగులకు మోటారైజ్డ్ త్రిచక్ర వాహనాలను అంద జేయడం ఆనందాన్ని కలిగిందన్నారు. తాము ఇప్పటివరకు ఆత్మకూరు నియోజకవర్గంలో 900మంది దివ్యాంగులను గుర్తించామని వారిని ఆదుకునేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. గత నెల 22వ తేదీ అలెంకో వారి ఆధ్వర్యంలో ఎడిఎఫ్ సహాయ సహకారాలతో ఉపకరాణల గుర్తింపుకోసం శిబిరం నిర్వ హించారు. ఈశిబిరంలో 200మందికి పైగా దివ్యాంగులకు ఉపకరణాలు అవసరమని గుర్తించామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దివ్యాంగులకు ఎక్కడా వివక్ష లేకుండా, పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

## నిర్మాణాలు పూర్తయిన గృహాలకు విద్యుత్ సదుపాయాలు కల్పించండి

**నెల్లూరు కార్పొరేషన్, జూన్2, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టిడ్కో గృహాల పంపిణీకై లబ్ధిదారులు స్వయంగా గృహరుణాలను పొందేలా అవగాహన కల్పించాలని ,నిర్మాణాలు పూర్తిఅయిన గృహాలకు విద్యుత్ సదుపాయాలు వెంటనే కల్పించాలని అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదేశించా రు. కార్పొరేషన్‌లోని కమిషనర్ కార్యా లయంలో టిడ్కో విభాగం, విద్యుత్‌శాఖ, నగరపాలక సంస్థ అధికా రులు, మెప్మా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నఇర్వమించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నవరత్నాలు పథకంలో భాగంగా పేదలకు అందిస్తున్న గృహాలపట్ల ము ఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూ పిస్తున్నారని తెలిపారు. రుణాలు మంజూరైన లబ్ధిదారుల గృహాలను వేగంగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు. విద్యుత్, వీధిదీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాల వంటి మౌళికసదుపాయాలను టిడ్కో గృహ సముదాయాలకు కల్పించి లబ్ధిదారులకు కేటా యించాలని కమిషనర్ సూచించారు. విద్యుత్ శాఖ ఎస్ఈఈలు, టిడ్కో ఈఈ, మెప్మా విభాగం అధికా రులు, నగరపాలక సంస్థ టిపిఆర్ఓ ప్రసాద్, హౌసింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.



## నగరంలో అర్ధరాత్రి ఎస్పీ ఆకస్తిక తనిఖీలు



**నెల్లూరు, జూన్2 ప్రభాతవార్త-క్రైం** నెల్లూరు నగరంలో అర్ధరాత్రి పూట రైల్వేస్టేషన్, కూలగాయల మార్కెట్, మద్రాసుబస్టాండ్, ఆర్టీసీ బసా ండ్‌లతోపాటూ నగరంలోని ప్రలు ప్రదేశాలను ఎసీ ్ప తిరుమలేశ్వరర్‌రెడ్డి ఆకసి ్మకంగా తనిఖీచేసి ఆ సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి ఆయన తగు సూచనలు అందించారు. రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలపై ఆకతాయిగా తిరుగుతున్న వారిని ఆపి ప్రశ్నించారు. సరైన కారణాలు చెప్పిన వారిని ఓదిలివేని, ఆకతాయిలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల నగర ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ నూతనంగా నిర్మిస్తున్న ఫ్లైఓవర్ ప్రాంతంలో ఏర్పాటుచేసిన బారీగేట్లను, ఓన్‌వే ట్రాఫిక్‌ను పరిశీలించారు. గంజాయి అక్రమ రవాణాలు అరికట్టేందుకు వీలుగా రాత్రి సమయంలో ప్రయాణించే వాహనాలను కృనంగా తనిఖీచేయ్యాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ గస్తీ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హిమవతి, డిఎస్పీలు శ్రీనివాసుల రెడ్డి, సుభాన్‌బాషా, సిఐలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏఈలపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి



**నెల్లూరు జూన్ 2, ప్రభాతవార్త-వైద్యం** నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, నిర్లక్ష్యంగా వ్యవహ రించిన ఇరిగేషన్ ఏఈలపై హత్యాయత్నం కేసును నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు మూలం.రమేష్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని హరనాథపురం కూడలిలో ఉన్న ఇరిగేషన్‌శాఖ కార్యాలయంలో టీడీపీ, సిపిఎం పార్టీ నాయకులు భగత్‌కాలనీలో పెన్నానదిలో చిన్నారి ప్రాణాలను కాపాడే ప్రయత్నంలో మృతి చెందిన ఇద్దరు తల్లుల కుటుంబాలకు కారణమైన కాంట్రాక్టర్‌ని బ్లాక్‌లిస్టులో పెట్టాలని, ఏఈని సస్పెండ్ చేయకుండా అతనిపై మర్డర్ కేసు నమోదుకు సహకరించాలని ఈఈ నాగరాజుకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా టీడీపీ నగర అధ్యక్షుడు మామిడాల.మధు, నగర ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్, వారు మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖాధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిసున్నారన్నారు. ఎస్ఈకి వినతిపత్రం ఇద్దామని వస్తే ఆయన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పనిమీద బయటకి వెళ్ళినట్లున్నాడని ఎద్దేవా చేశారు. పెన్నా పరివాహక ప్రాంతంలోని భగత్‌సింగ్ కాలనీ ముంపుకు గురికాకుండా ఉండేందుకు రెండేళ్ళనాడు సీఎం జగన్ అక్కడ రక్షణ గోడ కోసం శంఖుస్థాపన చేశాడని, అయితే దానికోసం ఇప్పటి వరక ప్రభుత్వం నిధులనే విడుదల చెయ్యలేదన్నారు. త్వరలో ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతో అనిల్‌కుమార్ ఓట్ల కోసం నిధులు లేకుండానే పనులు ప్రారంభించి ఇద్దరి ప్రాణాలకు కారకుడైయ్యాడని విమర్శించారు. రివిట్‌మెంట్ పనులకు వర్క్ ఆర్డర్, ఎలాంటి అనుమతి పత్రాలు, ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా రూ.100కోట్ల పనులను అగ్రిమెంటు పత్రాలతో పనులు ఎలా ప్రారంభిస్తారని వారు అధి కారులను ప్రశ్నించారు. భూపరీక్షలు నిర్వహించేందుకు ఎంతలోతు ఎంత వెడల్పు తవ్వాలో కూడా సరిగా ఈఈ చెప్పలేకపోవడం సిగ్గుచేటన్నారు. ఆ పనులకు నిధులు విడుదల అయినా కాకపోయినా పనులు మొదలుపెట్టేటప్పుడు ఆప్రాంతంలో కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శమన్నారు. భూపరీక్షలు నిర్వహించేందుకు 10అడుగులలోతు తవ్వేతే చాలని అధికారులు 25 అడుగులలోతు తవ్వి రెండు ప్రాణాలను బలిగొన్నారన్నారు. ఈ మృతిని సుమోటోగా తీసుకుని ఎమ్మెల్యే, ఏఈలపై హత్యాయత్నం కేసును నమోదు చేయాలని ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డిని కోరారు. ఏది ఏమైనా కాంట్రాక్టర్ల వద్ద నుండి బాధిత ఒకొక్క కుటుంబానికి రూ.50లక్షలు నష్టపరిహారం వారంలోపు అందించాలని, లేనిపక్షంలో సిపిఎం, టీడీపీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు.బాలాజీ, కప్పిర.శ్రీనివాసులు, పిట్టి.సత్యానాగేశ్వరరావు, కాకర్ల.తిరుమలనాయుడు, నారా.శ్రీనివాసు లునాయుడు, ఉచ్చి.భువ నేశ్వర్‌ప్ర సాద్, మహేంద్రరెడ్డి అలియాస్ (చిన్నబ్బ య్య)ఆకుల.హనుమంతు, వినుకుల.సుధాకర్, జహీర్, ప్రశాంత్, మొయినుద్దీన్, ఎం.మోహన్‌రావు, మాదాల. వెంక టేశ్వర్లు, కత్తి.శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, కాయల.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రకోటలో అక్రమ గ్రావెల్ తరలింపుపై మైనింగ్ విజిలెన్స్ దాడులు

**కావలి, జూన్ 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోటలో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న దిబ్బలపై(తిప్ప) మైనింగ్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఇటీవల తెలుగుదేశం, అఖిలపక్ష పార్టీల నేతలు రుద్రకోటలో గ్రావెల్ అక్రమంగా తవ్వి తీసుకెళ్లడంపై గందరగోళాలు చేపట్టడం తెలిసిందే. దాదాపు 50 అడుగుల లోతు వరకు గ్రావెల్‌ను అక్రమంగా తరలించినా అధికారులు మౌనం వహించడంపై ఈ నేతలు దుయ్యబట్టారు. ఈ నేపధ్యంలో మైనింగ్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జెసిబిలకు చెందిన రెండు ఎక్సాలేటర్లు సీజ్ చేసి రూరల్ పోలీసులకు అప్పజెప్పారు. తహశీల్దార్‌కు కూడా సమాచారం అందజేశారు. మైనింగ్ విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తారన్న ముందస్తు సమాచారంతో గ్రావెల్ మాఫియా అక్కడి నుంచి పరారైంది.

## ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో బదిలీలు

**నెల్లూరు కార్పొరేషన్, జూన్2, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉపరవాణా కమిషనర్ కార్యాలయంలో పరిపాలక అధికారిగా ఉన్న వంశీ గుంటూరు ఉపరవాణా కమిషనర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. గుంటూరు ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయంలో పనిచేస్తున్న సత్యక్రాంతి నెల్లూరులో జాయిన్ అయ్యారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఒంగోలు కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఒంగోలు కార్యాలయం నుండి సిహెచ్ కృష్ణయ్య సీనియర్ అసిస్టెంట్ బదిలీతో నెల్లూరు కార్యాలయంలో రిపోర్టు చేశారు.

## స్పందన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, జూన్2, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న అపరిష్కృత ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్‌మర్మత్ క్షేత్రస్థాయిలో పర్యటించారు. శుక్రవారం స్థానిక నారాయణరెడ్డి పేట, అరవింద్‌నగర్ తదితర ప్రాంతాల్లో స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఫిర్యాదు దారులతో నేరుగా మాట్లాడారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదే శించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని రకాల ఫిర్యాదులను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జంతువుల సంరక్షణకు అసరమైన ఏర్పాట్లు...**

నగరపాలక సంస్థ పరిధిలోని కల్లూరుపల్లిలోని సంస్థ పరిధిలోని కల్లూరుపల్లిలోని మహావీర్ పశు సంరక్షణ సేవాకేంద్రాన్ని కమిషనర్ సందర్శించారు. కేంద్రంలో సంరక్షణ పొందుతున్న వివిద రకాల జంతువుల పర్యవేక్షణను పరిశీలించి, వాటి సంరక్షణకు నగరపాలక సంస్థ నుంచి అవసరమైన సాయాన్ని అందిస్తామని కమిషనర్ నిర్వహకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, ఇతర విభాగాల సిబ్బంది, సచివాలచ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వైసిపి యువజన అధ్యక్షులు చిరమణ సురేష్ జన్మదిన వేడుకలు



**బుచ్చి జూన్ 2 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలం వైసిపి యువజన అధ్యక్షులు చిరమణ సురేష్ జన్మదిన వేడుకలు నాయకులు,కార్యకర్తలు రేబాలలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధిగా జిల్లా రైతు విభాగం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి,కౌన్సిలర్ ప్రత్యూషా,కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, మైనార్టీనాయకులు ఫతాన్ మహబూబాషా, చల్లాయపాళెం వెంకయ్య, మురళీ,ఇలియాజ్,కో ఆప్షన్ మెంబర్ చిన్నాల్లాబక్కు,కౌన్సిలర్ రహమత్‌భాషా,పఠాన్ మహభూభాషా (చాందిని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకున్ కట్ చేసి ఆయనకు తినిపించారు.ఈ సందర్భంగా సూరా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు సురేష్ పార్టీకోసం ఎప్పుడు కృషి చేస్తుంటారని అన్నారు.అలాగే మండలంలో పక్కాగృహనిర్మాణాలు వేగవంతంగా నిర్మాణం చేసి ప్రజలకు అందిస్తున్నారని ఆయనను అభినందించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతు కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలోవైసిపి నాయకులు కార్యకర్తలు, పంచేడు నాయకులు ప్రభాకర్‌రెడ్డి,శేఖర్‌రెడ్డి,ప్రసాద్‌రెడ్డి సురేష్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుతో చెంచలబాబుయాదవ్ బేటి



**ఉదయగిరి జూన్ 2 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని చెంచలబాబు అతిధి గృహంలో తెలుగుదేశం నాయకులు మాట్లాడుతు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడ్ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్ బేటి అయినట్లు తెలిపారు.నియోజకవర్గ పరిశీలకులతో చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న చెంచలబాబుయాదవ్ మర్యాదపూర్వకంగా చంద్రబాబునాయుడ్ని కలిసినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని బడుగు బలహీన వర్గాలను పార్టీకి మరింత దగ్గర చేయాలని సూచించారని తెలిపారని అన్నారు.

## మహిళల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం

**అనంతసాగరం,జూన్2ప్రభాతవార్త:** టిడిపి జాతీయ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల అభ్యున్నతే ధ్యేయంగా మహిళలకు ప్రత్యేకంగా మేనిఫెస్టోను ప్రకటించారని అనంతసాగరం మండల టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధు సూధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మే 28న విశాఖపట్నంలో జరిగిన మహానాడు కార్యక్రమంలో చంద్ర బాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ మానిఫెస్టో ప్రకటించిన విషయం తెలిసిందే అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20లక్షల ప్రవేటు ఉద్యోగాలు మేనిఫెస్టోలో ప్రకటించారన్నారు. 2024లో టిడిపి అధికారంలోకి రావడం తధ్యమన్నారు. చంద్రబాబు నాయుడు సిఎం బాధ్యతలు చేపడతారన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోను జిల్లా టిడిపి అధిష్టానం ఆదేశాల మేరకు కరపత్రాలు ముద్రించి అనంతసాగరం మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి ప్రనతి గ్రామంలో చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మెనిఫెస్టోను ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

## 104లో కనుమరుగైన డాక్టర్లు ..... వైద్యం కరువు.....




**ఉదయగిరి జూన్ 2 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలో గుడినర గ్రామంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసి 104 సేవలు ప్రజలకు ఎలాంటి మేలు చేకూర్చే విధంగా లేవని పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామాలలో ఇంటింటికి వెద్యం అందించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని ఉద్యోగులు నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని వెల్లువెత్తుతున్నాయి..శుక్రవారం నాడు 104 ఇంటింటికి వైద్యం కార్యక్రమంలో అక్కడ వుండవలసిన ఓపి డాక్టర్, హెల్త్‌సూపర్‌వైజర్ ,హెల్త్ అసిస్టెంట్,హౌస్ డాక్టర్ ఎవ్వరు కూడా కనిపించలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉన్నామనే భ్రమ కల్పించడానికి 104 వాహనాన్ని సచివాలయం వద్ద ఆపి సిబ్బంది లేకపోవడంతో వైద్యం కోసం వచ్చిన వారు నిరాశ చెందాల్సిన పరిస్థితి ఏర్పడందని పలువురు వాపోయారు.ఒక ఎఎన్ఎం,ఒక ఆశావర్కర్‌ని అక్కడ పెట్టి వైద్యం అందిస్తున్నట్లు భ్రమ కల్పించారని తీవ్ర విమర్శలు చేశారు.ప్రభుత్వ యొక్క ఆశయాలకు తూట్లు ప్రజలకు అందాల్సిన వైద్యం అందించకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న సిబ్బందిపై జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి 104 సేవలు ప్రజలకు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని వారు కోరారు.

## ట్రంకురోడ్డుపై వున్న విగ్రహాలపై తీగలను, వైర్లను తొలగించాలి



**కావలి, జూన్ 2 ప్రభాతవార్త** కావలి పట్టణ ట్రంకురోడ్డు మీద వున్న విగ్రహాలపైన తీగలు, వైర్లను వెంటనే తొలగించాలని బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం డిమాండ్ చేశారు. శుక్రవారం కావలి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శివారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం బ్రహ్మానందం మాట్లాడారు. కావలి ట్రంకురోడ్డులో జాతీయ నాయకుల విగ్రహాలు వున్నాయన్నారు. ఈ విగ్రహాలపైన తీగలు, వైర్లు వెళ్తున్నాయన్నారు. దీంతో ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. ట్రంకురోడ్డులో వున్న చత్రపతి శివాజీ విగ్రహం మీద వెళ్తున్న తీగల్ని తొలగించాలని పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కి విన్నవించడం జరిగిందన్నారు. అయినా నేటికి తీగలు, వైర్లు తొలగించలేదన్నారు. నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేయాలన్నా, అభిషేకం చేయాలన్నా వైర్లు తగులుతున్నాయన్నారు. దీనివల్ల ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. అధికారులకు ఈ మాత్రం తెలియదా అని ఆయన ప్రశ్నించారు. అధికారులు స్పందించి వెంటనే విగ్రహాలపై వున్న వైర్లు, తీగలు తొలగించాలని బ్రహ్మానందం డిమాండ్ చేశారు.

## ఉదయగిరిలో ట్రైనీ కలెక్టర్ ఆకస్మిక తనీఖి



**ఉదయగిరి జూన్ 2 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని కృష్ణంపల్లి, ఆర్లపడియా, పలు గ్రామాలలో జిల్లా ట్రైనీ కలెక్టర్ విద్యాధరి ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె భూములు సర్వే చేసే విధానం పలు అంశాలపై విచారించారు. భూమి హద్దులు వాటి జియోగ్రఫీ, ఫోటో గ్రఫీ,అంశాలను అధికారులతో చర్చించారు. తహసిల్దారు సానా శ్రీనివాసులురెడ్డి, సర్వేయర్ తదితరులున్నారు.

# ఎన్నాళ్ళి నీటికష్టాలు

**జలదంకి,జూన్2,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో నీటిసరఫరా నాలుగురోజులనుంచి నిలిచిపోయివుంది.మోటార్లు,ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మత్తులంటుకాలయాపన చేస్తున్న అధికారులు ,పాలకుల తీరుపై ప్రజలు ధ్వజమెత్తుతున్నారు.కనీస అవసరాలు తీర్చలేని వీరిని ఏమనాలని అందరు ప్రశ్నిస్తున్నారు గ్రామంలో వడ్డెరపాళెం, ఇసుకదిబ్బ,గౌరవరం మేజర్‌కాలువ,చిప్పలేటి సమీపాన అంకమ్మగుడి ఎదురుగ వున్న బోర్లు గ్రామ నీటిఅవసరాలను తీరుస్తున్నాయి.అయితే ఎందుకనో వున్నట్లుండి అవి మరమ్మత్తులకు గురయ్యాయని అంటున్నారు.ఎస్.సి కాలనీలకు సరఫరాచేసి బోరు మోటారు స్తానే మరో మోటారు ఏర్పాటుచేసి శుక్రవారం నీటి సరఫరాను పునరుద్దరించారు.మిగతా వాటి విషయం ఇదిగో అదిగో అంటున్నారని ఆయా ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.ప్రస్తుత ఎండల్లో బిందెడునీటికోసం దిక్కులుచూడాల్సిన పరిస్తితి ఏర్పడివుందని వారు బావురుమంటు న్నా రు.ప్రత్యామ్నాయంగ ఎలాంటి వసతులులేవని ఇలాంటి స్తితిలో మాబాధ వర్ణనాతీతమని మహిళలు లబోది బోమంటున్నారు.రోజూ కూలిపనులకువెళ్ళి కుటుంబాలను నెట్టుకొస్తున్న తాము ఈనీటి అవస్తలవల్ల తప్పనిసరిపరిస్తితులలో ఇళ్ళవద్ద వుండాల్సిన దుస్తుతని అంటున్నారు.ఎవరివద్దకు వెళ్ళి గోడువెళ్ళబుచ్చుకున్న ప్రయోజనం శూన్యంగ వుందని గోడువెళ్ళబుచ్చుకుంటున్నారు.ఈనీటి కష్టాలకడలితో పడలేక మండల కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్ పైఅదికారులకు ఫిర్యాదుచేశాడు. దీంతో అధికారుల బృందం విచ్చేసి



పరిశీలించి వెళ్ళినట్టు చెపుతున్నారు.మరి ఎప్పటికి ఈ నీటి సమస్యను పరిష్కరిస్తారో మాకష్టాలు ఎప్పటికి తీరుతాయోనని స్తానికులు పెదవివిరుస్తున్నారు.

# ప్రారంభమైన మాతమ్మ తిరునాళ్ళు

**జలదంకి,జూన్2,ప్రభాతవార్త:**జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీ పరిధిలోని 9వమైలు అరుందతీ వాడలో వేంచేసివున్న గ్రామదేవత మాతాపరమేశ్వరి అమ్మవారి తిరునాళ్ళు శుక్రవారం ప్రారంభమయ్యాయి.భక్తులకొంగబంగారమైన మాతమ్మకు మూడురోజులపాటు వేడుకలు నిర్వహిస్తారు.మొదటిరోజు అమ్మవారికి పుట్ట బంగారం కార్యక్రమం సాంప్రదాయబద్దంగ సాగింది.డప్పు వాయిద్యాలు.తప్పెట్లమోతలతో ప్రధానగ్రామానికి తూర్పువైపున చీకటివాగు సమీపంలోంచి పుట్ట బంగారాన్ని సేకరించి తీసుకువచ్చారు.అనంతరం విశేషపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.రాత్రివేళ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ నిర్వాహకులు తగు ఏర్పాట్లుచేశారు.



# శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణానికి విరాళం

**కందుకూరు,జూన్2,ప్రభాతవార్త:** కందుకూరు గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణ పనులు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి సారధ్యంలో,కమిటీ సభ్యుల పర్యవేక్షణలో శరవేగంగా సాగుతున్నాయి.శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సమక్షంలో విశ్రాంత హౌసింగ్ డిఈ పావులూరి నాగేశ్వరరావు,ధర్మపత్ని పద్మజ,కుమారుడు పవన్‌కుమార్ 25,116లను కమిటీ సభ్యులు కొండూరి వసంతరావుకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పున:నిర్మాణానికి ఇప్పటివరకు అనేకమంది దాతలు భాగస్వాములైనందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.వారికి వారి కుటుంబసభ్యులకు ఆ తల్లి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ



చైర్మన్ తోకల కొండయ్య,సూరం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి ఎంపీ బ్రిడ్జిభూషన్ దిష్టిబొమ్మ దగ్ధం

**నెల్లూరు,జూన్2 ప్రభాతవార్త-విద్య** భారత మహిళా రెజ్లర్లపై లైంగిక వేదింపులకు పాల్పడిన బిజేపి ఎంపీ బ్రిడ్జిభూషన్‌ను తక్షణం అరెస్టుచేయ్యాలని డిమాండ్ చేసూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో బ్రిడ్జిభూషన్ దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి షానవాజ్‌లు మాట్లాడుతు తమపై లైంగిక దాడులకు పాల్పడిన వారిని అరెస్టుచేయ్యాలని శాంతియుతంగా దేశారాజధాని డిల్లీలో నిరసన చేస్తున్న బాధిత రెజ్లర్స్‌ను అరెస్టుచేయటం దారుణమన్నారు. నేరారోపణ ఎదుర్కొంటున్న ఎంపీని ఇంతవకూ అరెస్టు చేయకపోవటం సిగ్గుచేటరన్నారు. వెంటనే నిందితులను శిక్షించి బాధితులకు న్యాయం చేయ్యాలని లేకుంటే దేశవ్యాప్తంగా ఆందోళణ ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజీజ్, అహ్మద్, రమణయ్య, మున్నా, మధు, షాకీర్, వెంకటేశ్వర్లు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.




## తోపుడు బండ్లు అందించిన ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు,జూన్2,ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని 6వ వార్డుకు చెందిన పేదలైన సయ్యద్ చాంద్‌భాషా,షేక్.బీబ్‌జాన్‌లు చిరువ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కందుకూరు టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు వారిద్దరికీ తోపుడుబండ్లు అందజేశారు.చిరువ్యాపారులు,పేదల స్వశక్తితో ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వర రావు ,కంద్రా మాల్యాద్రి,షేక్. సలాం,షేక్.ఫిరోజ్,ఐటిడిపి కోఆర్డినేటర్ షేక్.మున్నా,వేముల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# గర్భవతులు,బాలింతలకు అవగాహన సదస్సు

**ఉలవపాడు,జూన్2,ప్రభాతవార్త:** గర్భవతులు,బాలింతలు,నవజాత శిశువులు సంరక్షణ గురించి ప్రజలకు సులభమైన విధానాల ద్వారా అవగాహన కల్పించడానికి శుక్రవారం ఉలవపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు,నర్సింగ్ స్టాఫ్‌కి శిక్షణ నిర్వహించారు.జాతీయ ఆరోగ్య మిషన్ కేర్ కంపానియన్ ప్రోగ్రాం అసోసియేషన్ వాసవి ఈ కార్యక్రమంలో పాల్గొని బొమ్మలు,చార్ట్స్ ఉపయోగించి ఆరోగ్య విద్య అందించే విధంగా కేర్ కంపానియన్ ప్రోగ్రాం ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు.గతనెల తిరుపతిలోప్రత్యేక శిక్షణ పొంది వచ్చిన నర్సింగ్ స్టాఫ్ పర్వీన్,సామ్యులకు సర్టిఫికెట్స్ అందించారు.ప్రతి రోజూ గర్భవతులు,బాలింతలు,నవజాత శిశువులకు మెరుగైన ఆరోగ్య విద్య అందించడానికి,తద్వారా వారి ఆరోగ్యం కాపాడడానికి ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సతీష్,శివానంద్,సురేష్,ఐశ్వర్య,శ్రీజరెడ్డి,హెడ్‌సిస్టర్ లిల్లీ రోజ్‌రాణి,ఇతర నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని సత్కరించిన బ్రహ్మారెడ్డి

**నెల్లూరు జూన్ 2, ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డిని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్ జూలకంటి.బ్రహ్మారెడ్డి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీధర్‌రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. అనంతరం బ్రహ్మారెడ్డిని కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి బ్రహ్మారెడ్డిని తిరిగి సత్కరించారు.



## కావలి వ్యవసాయ శాఖ ఎడిఏగా నాగరాజు

**కావలి, జూన్ 2 ప్రభాతవార్త:** కావలి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులుగా(ఏడిఏ) సి.హెచ్.నాగరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సూళ్ళూరుపేట నుంచి బదిలీపై కావలికి వచ్చారు. నిన్నటి దాకా ఇక్కడ పనిచేస్తున్న ఏడిఏ కన్నయ్య నెల్లూరు సాయిల్ టెస్టింగ్ కేంద్రానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన ఏడిఏ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్ని రైతులకు వర్తింపజేస్తామన్నారు.రైతులకు అభ్యున్నతికి నిరంతరం పాటుపడతామన్నారు.



## బోగోలు ఎంపిడివోగా సుబ్బారావు బాధ్యతలు స్వీకరణ

**బిట్రగుంట, జూన్ 2 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఇన్‌చార్జుల పాలనలో వున్న మండలానికి సాధారణ బదిలీలోకావలి మండల నుండి ఎంపిడివోగా పనిచేస్తున్న సుబ్బారావుబోగోలుకు బదిలీ అయ్యారు.

## ఇకపై ప్రతి సోమవారం ఎంపిడివో కార్యాలయంలో స్పందన

**బిట్రగుంట, జూన్ 2 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 5 నుండి ప్రతి సోమవారం ఎంపిడివో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ తెలిపారు. ఎంపిడివో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే స్పందన కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## రైలు పట్టాలపై వృద్ధురాలు ఆత్మహత్య

**బిట్రగుంట, జూన్ 2 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కొడవలూరు-తలమంచి రైల్వే స్టేషన్ల మధ్య కి.మీ.186/33-31ల మధ్య శుక్రవారం వృద్ధురాలు ఆత్మహత్య చేసుకుందని జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు.వృద్ధురాలు వయసు 65 నుంచి 70 సంవత్సరాలు వుంటుందని, ఆమె నీలం రంగు చీర ధరించి, గుండు చేయించుకొని వుందని తెలిపారు. ఆమె వద్ద నెల్లూరు 2వ డిపో పల్లెవెలుగుకు చెందిన బస్సు టికెట్ వుందని తెలిపారు. ఆచూకి తెలిసిన వారు జిఆర్‌పి ఎస్ఐని సంప్రదించాలని సూచించారు.

## ఆర్ఎస్ఆర్‌లో యోగాపై అవగాహన




**బిట్రగుంట, జూన్ 2 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నెహ్రూ యువకేంద్రం నెల్లూరు వారి సహకారంతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఖాదర్‌బీ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్‌లో భాగంగా యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ఎ.మహేంద్రరెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, పర్యావరణం యువతకు ఎంతో ఉపయోగమో వివరించారు. యోగా నిర్వాహకురాలు స్వర్ణలత మెడిటేషన్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి, హెచ్‌వోడి లక్ష్మీకృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కిరణ్‌కుమార్, జగదీష్, వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు షేక్ ఖాదరిబీ, అబ్దుల్ అలీం, పి.వెంకటేశ్వర్లు, మధుసూదన్‌రావు, ఘనీబాషా, ఎస్.బ్రహ్మయ్య, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలి



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషకాహారాన్ని తప్పక తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక అన్నారు. కోవూరు మండలం పీఆర్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భవతులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలు అందించే పౌష్టికాహారంతో పాటు పాలు, ఆకుకూరలు ఎకునకవగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, మహిళా పోలీసు మంజుల, వార్డు సభ్యులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి, సుమతి, నాగమ్మ, ఆయాలు ఉన్నారు.

## స్పందన అర్జీపై ఎంపీడీవో పరిశీలన



కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన దర్శిగుంట శ్రీనివాస్ అనే వికలాంగుడు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా దరఖాస్తు చేయడం జరిగింది. ఈ మేరకు శనివారం స్పందనలో వచ్చిన ఈ అర్జీని ఎంపీడీవో శ్రీహరి స్వయంగా అర్జీదారుని ఇంటికి వెళ్లి పూర్తిగా పరిశీలించారు. ఈ నివేదికను స్పందన ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీడీవో పేర్కొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాలి



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవడానికే ఇటువంటి సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం టీచింగ్, నాన్ టీచింగ్ అధ్యాపకులకు ఎంఎస్ వార్డ్ అప్లికేషన్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ వోర్డ్ మరియు అప్లికేషన్ మీద మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగేంద్రకుమార్, సీఎస్ఈ విభాగాధిపతి వి. గాయత్రి, సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి టి. సాయిప్రసాద్‌రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా డాక్టర్ పి. బాబు, డాక్టర్ టి. రవికుమార్, వి. రాము, వి. భారతిలు వ్యవహరించారు.

## 5న అర్బన్ తాశీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

నెల్లూరు,జూన్2 ప్రభాతవార్త-విద్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 5వతేదీ సోమవారం నుండి ప్రతి సోమవారం తమ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని నెలూరు అర బ్బన్ మండల తాశీల్దారు నిర్మాలానంద బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలనుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అందరూ మండలస్థాయి అధికారులు పాల్గొని అర్బన్ ప్రాంత ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిచేందుకు కృషిచేయటం జరుగుతుందన్నారు. అర్బన్ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు



**సైదాపురం జూన్ 2 ప్రభాతవార్త** మండలంలో ఉన్న 19 రైతు భరోసా కేంద్రాలలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి హైమావతి తెలిపారు. సైదాపురం -1 రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం రైతులకు 50 శాతం రాయితీ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందించారు.ఈకార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు జి.శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

## సర్వీసులను మరింత మెరుగు పరచుకోవాలి



**సైదాపురం జూన్ 2 ప్రభాతవార్త** గ్రామ సచివాలయం ద్వారా చేసే సర్వీసులను మరింత మెరుగు పరచుకోవాలని ఎంపిడిఒ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.మండల పరిధిలోని సైదాపురం-1,చాగణం గ్రామ సచివాలయాలను శుక్రవారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా హాజరుపట్టికలను తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## త్రిబుల్ రైడింగ్ చేస్తే కఠిన చర్యలు : సిఐ



**బుచ్చి జూన్ 2 ప్రభాతవార్త** మోటార్‌బైకులపై త్రిబుల్ రైడింగ్ చేస్తు,పెద్దపెద్ద శబ్దాలతో మోటార్‌బైకులపై వెళితే కఠిన చర్యలు తప్పవని సిఐ రామారావు హెచ్చరించారు.బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్‌లో ఎస్ఐ వీరప్రతాప్‌తో కలిసి ఆయన ట్రాప్‌కిని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతు యువత ఇష్టానుసారంగా మోటార్‌బైకులపై వెళుతు ప్రమాదాలు చేస్తు ప్రమాదాలకు గురై ప్రాణాలు పొగోట్టుకుంటున్నారని అన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు మోటార్‌బైకులు ఇచ్చి వదలి వేస్తున్నారని దాని వల్ల వారు ఇబ్బందులు తెచ్చుకుంటున్నారని అన్నారు. అలాగే ఆటో వాలాలు ఇష్టాను సారంగా ఓవర్ లోడ్లు ఎక్కించుకొని వెళుతున్నారని వారిపైన కేసులు వ్రాయడం జరుగుతుందని అన్నారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా ఇండ్లకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్ఐ వీరప్రతాప్ వాహనాలకు జరిమానాలు విధించారు.ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ అనీల్ ఉన్నారు.

## రెజరర్లపై లైగింక వేదింపులు సిగ్గు చేటు



సీతారామపురం జూన్ 2 ప్రభాతవార్త భారత సంస్కృతి ,సాంప్రదాయాలు,సనాతన ధర్మాలు కాపాడుటలో తమకే పూర్తి స్థాయిలో హక్కు వుందని చెప్పుకునే బిజెపి నాయకులు భారత మహిళ రెజరర్లపై లైంగిక వేదింపులకు పాలుపడడం సిగ్గు చేటు అని దళిత క్రైస్తవ మహాసభ జాతీయ అద్యక్షులు మరియు భరత బచావ్ ఉద్యమ సభ్యులు కలెవల వెలిషి కుమార్ విమర్శించారు.భారత త్రివర్ణపథకాన్ని ప్రపంచంలో ఎగురవేసి భారత ప్రతిష్టను ప్రపంచ నలుమూలల చాటిచెప్పి ఎంతో శ్రమ పడి అంతర్జాతీయ పథకాలు సాదించిన భారత రెజరర్ల నేడు డిల్లీ వీదులలో న్యాయం కోసం దీక్షలు చేసే స్థితికి రావడం,సాదించిన అంతర్జాతీయ పథకాలను గంగానదిలో పడవేస్తామని చెప్పడం దేశ చరిత్రలో ప్రభుత్వంపై ఒక తిరుగుబాటుగా బావించాలని అన్నారు.లైంగిక వేదింపులకు పాలుపడిన పెడరేషన్ ఆఫ్ ఇండియా అద్యక్షులు బ్రిజ్ బోషన్ చరణ్‌పై ఏడు మంది మహిళలు ఇచ్చిన కేసును నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశా రు. మాజీ ఎంపిపి నేలటూరు అబ్రహాం,భారత్ బచావ్ సభ్యులు పి.వి రమణయ్య, నేలటూరు జాష్వా తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో సమస్యలు పరిష్కారం



**సైదాపురం జూన్ 2 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మండల ప్రజల సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దారు ఎన్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక తహసిల్దారు కార్యాయలంలో ఆయన మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మద్యహా ం ఒం టి గంట వరకు తహసిల్దారు కార్యాలయంలో మండల స్థాయిలోని అన్ని శాఖల అదికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి రీ సర్వే తహసిల్దారు ప్రసాద్ ఉన్నారు.

## యువత ఉద్యమంలో బాగస్వాములు అవ్వాలి



**సైదాపురం జూన్ 2 ప్రభాతవార్త** ఎస్‌సి వర్గీకరణతోనే మాదిగల భవిష్యత్తు ఉంటుందని దీంతో యువత ఉద్యమంలో భాగస్వాములై పోరాటం చేయాలని ఎంఆర్‌పిఎస్ వెంకటగిరి నియోజకర్గం ఇంచార్జి మంగలపూరి సురేష్ మాదిగ తెలిపారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు అద్యక్షుడైన మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గోటు విలేజ్ కార ్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తోకలపూడి, లింగసముద్రం ,కృష్ణారెడ్డి పల్లి,తోచాం, గులించర్ల,చీకవోలు తదితర గ్రామాలలో ఎంఆర్‌పిఎస్ బృందం పర్యటిస్తు గ్రామ కమీటిలు నిర్మాణం శుక్రవారం చేపట్టారు.ఈకార్యక్రమంలో వేణుగోపాల్,ప్రశాంత్‌కుమార ,రాజ్‌కుమార్ తదిత ర్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాలేపాటి



**కావలి రూరల్, జూన్ 2 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒరుగంటి మాలకొండయ్య కుమారుడు ఒరుగంటి మహేష్ వివాహ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, నాయకులు వాయిల శీనుబాబు, సోమయ్య గారి రమణ, పొన్నగంటి రవీంద్రనాథ్, రాజా, చిమ్మిలి మార్కండేయులు, మనోహర్, చినబాబు, ఎర్రయ్య, గోవిందు, శ్రీరాములు, శ్రీనివాసులు, మధు, మనోజ్, యోహాను, బాబురావు, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ లక్ష్యాలు అధిగమించడంలో అలసత్వం వహిస్తే చర్యలు



**కావలి, జూన్ 2 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాకరంగా ప్రవేశపెట్టిన సచివాలయ లక్ష్యాలను అధిగమించికపోతే చర్యలు తప్పవని డిఎల్‌డివో కనకదుర్గాభవాని హెచ్చరికలు చేశారు. శుక్రవారం ఆమె కావలి పట్టణంలోని దంతం వారి వీధిలో వున్న సచివాలయాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. ఆ సమయంలో వున్న సచివాలయ సిబ్బందితో మాట్లాడారు. రికార్డులు పరిశీలించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు చోటుచేసుకోకుండా అంకితభావంతో పనిచేయాలని ఆమె వారికి తెలిపారు.

## సంక్షేమపథకాలపై ఎంపిడిఒ సమీక్ష




**సంగం జూన్ 2 ప్రభాతవార్త** సంక్షేమపథకాలు,పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఎంపిడిఒ గోపి సచివాలయ కార్యదర్శులతో ,వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఎఎన్ఎంలతోసమీక్షి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయుష్మాన్ భారత్,ఇకెవైసి త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నెల నుండి 6 సంవత్సరాల వరకు ఎత్తు బరువులను పరిశీలించే కార ్యక్రమాన్ని పదోతేదిలోపు పూర్తి చేయాలని అన్నారు.ప్రధామంత్రి సురక్ష భీమాయోజన,జీవన్ జ్యోతి భీమాయోజన్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈకార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు,వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో 10 మందికి స్వల్పగాయాలు



కొడవలూరు జూన్ 2 ప్రభాతవార్త: కొడవలూరు మండలం, గండలవరం సమీపంలోని శుక్రవారం తెల్లవారు జామున జాతీయరహదారిపై కావలివైపు నుండి నెల్లూరు వైపుకు వస్తున్న ఒక రొయ్యల బాక్స్ కంటైనర్‌కు ఆకస్మాత్తుగా ఒక్కసారిగా గొర్రెలు రోడ్డుపైకి కంటైనర్‌కు అడ్డుగా రావటంతో వాటిని తప్పించే ప్రయత్నంలో వాహనం వేగాని నెమదిగా చేసే క్రమంలో అదే సమయంలో వేనుక వస్తున్న బిగ్‌బస్ ట్రావెల్స్ బస్సు, నిలిచిన బాక్స్ కంటైనరును ఢీ కొట్టడం జరిగింది. ఈ సంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 37మంది ప్రయాణికులలో 10 మందికి స్వల్పగాయాలు, 7గొర్రెలు అక్కడికక్కడే చనిపోయాయి. ఈ సమాచారం అందుకున పోలీసులు సంఘటర స్థలానికి చేరుకొని, పరిస్థిని సమీక్షించారు. క్షతగ్రాతులను నెల్లూరులోని ప్రభుత్వ హాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసామని కొడవలూరు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

## వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ నేడే




**వింజమూరు,జూన్2ప్రభాతవార్త:** వింజమూరులోని బొమ్మరాజు చెరువు సమీపంలోని కాకర్ల చారిటబుల్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్ద పేద వ్యాపారులకు తోపుడు బండ్లను పంపిణీ చేస్తారని ట్రస్ట్ సిఇఒ కాకర్ల వెంకట్, కార్యనిర్వాహకులు మాలేపాటి చైతన్య తెలిపారు . శనివారం ఉదయం 9గంటలకు ట్రస్ట్ ప్రధాన కార్యాలయం వద్ద నియోజకవర్గంలో పలువురు పేద వ్యాపారులను గుర్తించి వారికి మరింత చేదోడువాదోడుగా నిలిచేందుకు వారి వ్యాపారాల నిమిత్తం ప్రత్యేకంగా తయారు చేయించి తోపుడు బండ్లను అందజేస్తున్నామన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు , టిడిపి యువనేత కాకర్ల సురేష్ నియోజకవర్గంలో వరుసగా ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి సేవా కార ్యక్రమాలను పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా విశేషంగా సేవలందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఆరోగ్యరథం ద్వారా ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేసి పేదల ఆకలితీర్చేందుకు వింజమూరులో అన్న కాంటీన్ ఏర్పాటు చేసి ప్రస్తుత వేసవితాపం నుండి ఉపశమనం కలిగించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు , విద్య, క్రీడలు, వ్యవసాయం , అభాగ్యులకు ఆపన్నహస్తం అందించడం నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులు అందిస్తున్నారన్నారు.

## మాలకొండ హుండీ ఆదాయం రూ.1.13కోట్లు



**వలేటివారిపాలెం జూన్ 2, ప్రభాతవార్త** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వా మివారికి ఆలయ హుండీల ద్వారా రూ.1,13,68,261ల మేర ఆదాయ సమకూరింది.ఆలయ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 30మంది ఆలయ సిబ్బంది ఈ హుండీలను కొం డపైన కళ్యాణమండపంలో లెక్కించారు.కందుకూరు గ్రూపు దేవాలయాల ఈవో బైరాగి చౌదరి పర్యవేక్షించారు.భక్తులు తమ తమ కానుకలను,మొక్కుబడులును, పిడికిటి రూకలును, నిలువుదోపిడిలను స్వామివారికి సమర్పించు నిమిత్తం ఆలయ పరిధిలో నిర్వహకులు సుమారు 37 హుండీలను అందుబాటులో ఉంచారు.భక్తులు స్వామివారికి తమ తమ మొక్కుబడులును ఈ హుండీల ద్వారా సమర్పించారు.ఈ నగదుతోపాటు ఇతర దేశాల కరెన్సీని సైతం హుండీలలో స్వామివారికి బహుకరించారు. 0.248 గ్రాముల బంగారం, 2005 గ్రాముల వెండి, 95ఇంగ్లాండు డాలర్స్,118రష్యన్ డాలర్లు, దక్షిణాఫ్రికా కరెన్సీ 100 రాండ్స్, ఆస్ట్రేలియా కరెన్సీ 5డాలర్లు, సింగపూర్ కరెన్సీ 2డాలర్లు,చొప్పున భక్తులు స్వామి వారికి సమ ర్పించినట్లు కె.బి శ్రీనివాసరావు తెలిపారు. ఈ భక్తులు వసంతరావు, పరిటాల వీరాస్వామి, సంజీవరెడ్డి, అనుమోలు వెంకటేశ్వర్లుతోపాటు సుమారు 30మంది ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక జాగ్రత్తలు



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ పట్ల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పరిషత్ సీఈవో చిరంజీవి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ చంద్రశేఖరపురం గిరిజన కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యనభ్యసిస్తున్న చిన్నారుల వయస్సు, బరువు, ఎత్తు నిశితంగా పరిశీలించి వారు వయస్సుకు తగ్గట్టు బరువు , ఎత్తు ఉన్నారా అనే విషయాలను ఒక ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ వయస్సుకు తగ్గట్టు వారు బరువు లేకపోతే అటువంటి చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందించేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందజేస్తుందని, వాటిని వారికి సకాలంలో అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. మాతాశిశు సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు,బాలింతలకు రక్తహీనత లేకుండావారికి అవసరమైన పౌష్టికాహారాన్ని సమపాళ్లలో అందించేలా చూడాలన్నారు. ఈ పరిశీనలో అయన వెంట ఎంపీడీవో శ్రీహరి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించాలి



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందు లబ్ధిదారులు కూడా సహకరించాలని గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ దయాకర్ అన్నారు. కోవూరు మండలం గాంధీ గిరిజన కాలనీలో జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్ధిదారులకు మరింత అవగాహన కల్పించి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోవూరు గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## మన హాస్పిటల్‌లో బాలు జయంతి వేడుకలు ఈనెల 4న

నెల్లూరు జూన్ 2, ప్రభాతవార్త-వైద్యం దివంగత ప్రముఖ సినీ గాయకుడు ఎస్పీ.బాలసుబ్రమణ్యం 77వ జయంతిని ఈనెల 4న ఆదివారం నగరంలోని అరవిందనగర్‌లో ఉన్న మన ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు దగ్గుపాటి.రాధాకృష్ణ ఒక శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఔత్సాహిక గాయనీ గాయకులచే సంగీత నీరాజనం, పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ, జూనియర్ బాలు బిరుతాంకితుడు ఇందుశేఖర్‌ను సన్మానించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## శ్రీనివాసులుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**నెల్లూరు జూన్ 2, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 24వ డివిజనుకి చెందిన అంవ.శ్రీనివాసులు పుట్టినరోజు సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి కేకుకట్ చేసి అరవ.శ్రీనివాసులకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు కేకును తినిపించి, శాలువాతో సత్కరించారు.

## జెడ్పి కార్యాలయాన్ని సందర్శించిన ట్రైనింగ్ కలెక్టర్



**నెల్లూరు అర్బన్,జూన్2,ప్రభాతవార్త** శుక్రవారం ఉదయం జిల్లా పరిషత్ కార్యాలయంలోని ట్రైనింగ్ కలెక్టర్ సంజన సిన్హా పరిపాలన వ్యవహారాలు సంబంధించి రికార్డులు ఆన్లైన్ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా పరిషత్ కార్యాలయంలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి.చిరంజీవి పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ఇనమడుగు సెంటర్‌లో ఆక్రమణలు తొలగింపు



**కోవూరు, జూన్ 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెంటర్ ప్రాంతంలో రైల్వే స్థలాల్లో గత దశాబ్ద కాలంగా ఆక్రమించుకుని అనేక మంది వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆక్రమణల విషయమై విజయవాడ రైల్వే అధికారులకు ఒక నిర్దిష్టమైన ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు మేరకు రైల్వే అధికారులు ఈ ప్రాంతంలో రైల్వే స్థలాలను ఆక్రమించుకుని ఇళ్ల నిర్మాణం చేసుకుని వ్యాపారాలు చేసుకుంటున్న వారికి గత నెలలో నోటీసులు కూడా అందించారు. అయినా కూడా ఆక్రమణదారుల్లో ఎటువంటి స్పందన రాకపోవడంతో ఎట్టకేలకు శుక్రవారం ఉదయం రైల్వే పోలీసు భద్రతా సిబ్బందితో జేసీబీ ద్వారా ఆక్రమణలు తొలగించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆక్రమణదారులకు రైల్వే పోలీసులకు, అధికారులకు వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. రైల్వే శాఖకు సంబంధించిన స్థలాలు పరిశీలించే అధికారి ఫణి మోహన్‌రావు, రైల్వే సీఐ బి. వసంతరావు పర్యవేక్షణలో ఎట్టకేలకు జేసీబీ ద్వారా ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దశలో ఈ ప్రాంతంలో ఆక్రమించుకున్న ఆక్రమణదారులు తమను ఇక్కడే ఉంచేలా ఏర్పాటు చేస్తామని, ఇందుకు 2 లక్షలు ఇవ్వాలని రైల్వే శాఖ ఉదోనయగి ఒకరు తమకు చెప్పారని, అందుకు సంబంధించి ఆయనకు 20 వేలు కూడా తొలి దఫాగా ఇవ్వడం జరిగిందని ఆవేదనతో పేర్కొన్నారు. అయినా సరే సదరు స్థలంలో ఉన్న ఆక్రమణలను జేసీబీ ద్వారా పూర్తిగా తొలగించేలా రైల్వే శాఖ, పోలీసులు, భద్రతా సిబ్బంది, అధికారులు చర్యలు చేపట్టారు. ఒక దశలో ఈ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ట్రాఫిక్‌కు కూడా అంతరాయం ఏర్పడడంతో రైల్వే పోలీసులు ట్రాపిక్‌ను క్రమబద్ధీకరించారు.

## భూగర్బ జలాలు పెంపుకు అమృత సరోవర్ ప్రాజక్టు



**ఉదయగిరి జూన్ 2 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయాన్ని జిల్లా డ్వామా ఎపిడి గాయిత్రి సందర్శించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు సీతారామపురం ,ఉదయగిరి, మండలాలోని కొన్ని గ్రామాలను అమృత సరోవరం ప్రాజక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్బంగా రెండు మండలాల ఉపాధీ సిబ్బందితో సమీక్ష నిర్వ హించారు. సిబ్బంది వర్క్‌రికార్డులు,ఫీల్డ్ నేమ్ బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.

## నిరుపేద వృద్ధుల్ని అక్కున చేర్చుకొని ఆదరించాలి



**కావలి, జూన్ 2 ప్రభాతవార్త** జన్మించిన ప్రతి ఒక్కరు వృద్ధులవుతారన్న విషయం తెలుసుకొని నిరుపేద వృద్ధుల్ని అక్కున చేర్చుకొని ఆదుకోవాలని కావలి పట్టణ ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ చీదెళ్ల రవికాంత్ తెలిపారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని డిఆర్ విశ్వోదయ సేవా సమితి కార్యాలయంలో శుక్రవారం 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేల రూపాయలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చీదెళ్ల రవికాంత్ ముఖ్యఅతిధిగా పాల్గొని పేదలకు సరుకులు అందజేసి మాట్లాడారు. విశ్వోదయ, జవహర్ భారతి, ఇంజనీరింగ్ కళాశాలల విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి, విద్యాదాత అని కొనియాడారు. డాక్టర్ డిఆర్ పేరు మీద పేద వృద్ధుల్ని ఆదుకుంటున్న ఆయన కుమారులు వినయ్‌కుమార్‌రెడ్డి, విద్యాధరకుమార్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వృద్ధులను ప్రతి ఒక్కరు గౌరవంగా, ఆప్యాయతగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఏరియా వైద్యశాల చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ హరిత మాట్లాడుతూ పేదల్ని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి వుంటుందన్నారు.మరి ముఖ్యంగా వృద్ధులను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవా సమితి చైర్‌పర్సన్ దొడ్ల లక్ష్మి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, జవహర్ భారతి రిటైర్డ్ ప్రిన్సిపాల్ యం.వెంకటేశ్వర్లు, సభ్యులు నల్లూరి రామకృష్ణ, యం.నవీన్, యం.లక్ష్మీప్రసన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జవహర్ భారతి రిటైర్డ్ ప్రిన్సిపాల్ యం.వెంకటేశ్వర్లు తల్లి సంవత్సరిక వర్ధంతి పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లు, భోజనాలు అందజేశారు.

## కావలి మున్సిపల్ కమిషనర్ శివారెడ్డికి సిబ్బంది వీడ్కోలు



**కావలి, జూన్ 2 ప్రభాతవార్త** తాడేపల్లికి బదిలీ అయిన కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డికి మున్సిపల్ సిబ్బంది శుక్రవారం వీడ్కోలు పలికారు. ఆయనతో వున్న అనుబంధాన్ని పంచుకున్నారు. తాడేపల్లిలో డిప్యూటీ కమిషనర్‌గా మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు. మూడు నెలల క్రితం సెలవు పెట్టి వెళ్లిన శివారెడ్డికి ఆనాడు బదిలీ వీడ్కోలు సభ జరిగింది. ఇక కావలికి రారని అందువల్ల వీడ్కోలు సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి పంపడం తెలిసిందే. అయితే ఉన్నపళంగా ఆయన మళ్లీ కావలికి వచ్చి కమిషనర్ కుర్చీలో కూర్చోవడంతో పెద్ద చర్చనీయాంశమైంది. ఆయన అనుకున్నట్లుగా తాడేపల్లికి బదిలీ చేయించుకొని 'దటీజ్ శివారెడ్డి' అని అనిపించుకోవడం కొసమెరుపు.

## 'స్పందన'లోడివిజన్ స్థాయి అధికారులందరూ విధిగా పాల్గొనాలి

**కావలి, జూన్ 2 ప్రభాతవార్త** కావలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతున్న స్పందన కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులందరూ విధిగా పాల్గొనాలని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులందరూ వారివారి శాఖలకు చెందిన విజ్ఞప్తులను ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు జిల్లాలోని నెల్లూరులో, కావలి డివిజన్ స్థాయి, మండల స్థాయిలలో స్పందన-ప్రజావిజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమం ప్రతి సోమవారం జరుగుతుందన్నారు. మండల స్థాయి అధికారులందరూ తహాశీల్దార్ కార్యాలయంలో కానీ మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో కానీ స్పందన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. స్పందన దరఖాస్తుదారుల సమస్యలు ఆయా డివిజన్, మండల స్థాయిలలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుదారులు వ్యయప్రయాసాల కోర్చి నెల్లూరు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని ఆర్డీవో శీనానాయక్ తెలిపారు.కేవలం జిల్లా స్థాయిలో పరిష్కారం కావాల్సిన సమస్యల కొరకు మాత్రమే నెల్లూరు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలని ఆయన తెలిపారు.

## జనసేన బలోపేతంకై కృషిచేసిన వారికి జ్ఞాపికల బహూకరణ



**నెల్లూరు,జూన్2 ప్రభాతవార్త-విద్య** కష్టకాలంలో తమతోపాటూ నడుస్తూ జిల్లాతోపాటూ నగరంలోని అన్నీ డివిజన్లు,మండల్లాల్లో పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుల సూ ్వరి మరువలేనిదరి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకులను, కార్యకర్తలను నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన జ్ఞాపికలను అందించి సత్కరించారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన జ్ఞాపికల బహూకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పార్టీని మరింత బలో పేతం చేయ్యాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ కలిసికట్టుగా కష్టడితే భవిష్యత్ జనసేనదేని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం నగర అధ్యక్షులు దుగి ్గశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు పార్టీ కోసం కష్టపడిన వారిని నేడు సత్కరించుకోవటం సంతోషంగా ఉందన్నారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో సముచిత స్థానం దక్కుతుందని, కష్టపడే వారికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశ్యంతోనే నేడు ఈ జ్ఞాపికలను అందించటం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా జిల్లాలోని అందరూ పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. స్థానికంగా ఉన్న సమస్యల సాధనకోసం పాటుపడాలని తద్వారా ప్రజలకు చేరువ అవ్వాలని కోరారు. నాయుకులు షేక్.ఆలియా తోపాటూ నగరంలోని అన్నీ డివిజన్‌లకు చెందిన ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు కృషి చేద్దాం

**నెల్లూరు జూన్ 2, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలో క్షయవ్యాధి నిర్మూలనకు ప్రభుత్వ వైద్యులు, సిబ్బందితోపాటు, ప్రైవేటు వైద్యులు కృషి చేయాలని ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ స్పెషాలిటీ ఆసుపత్రిలో నమోదైన క్షయవ్యాధి కేసుల రికార్డులను పరిశీలించారు. అనంతరం అక్కడి హెచ్‌ఓడీలతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటప్రసాద్ మాట్లాడుతూ క్షయవ్యాధి నివారణకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు విడుదల చేసిందన్నారు. మంచి మందులతోపాటు రోగులకు పౌష్టికాహారం కోసం నెల, నెలా నగదు అందిస్తోందన్నారు. నారాయణ ఆసుపత్రిలో 3నెలల్లో 500మందికి క్షయవ్యాధి పరీక్షలు చేయగా 30మందికి వ్యాధి నిర్ధారణ కావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. నారాయణ వైద్యులు పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు వైద్యశాఖకుఎ అందించాలన్నారు. అలా అందిస్తే ప్రభుత్వం నుంచి వైద్యశాఖ రోగులకు నిత్యం పరిశీలిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపడుతుందన్నారు. రోగులకు నెలకు రూ.500 పౌష్టికాహారం అందిస్తామన్నారు. అలాగే తొలిసారిగా కేసును గుర్తించిన డాక్టర్‌కు సైతం ప్రోత్సాహకం కింద రూ.500 అందిస్తామన్నారు. టీబీ అనుమానితులైన పేదవారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపితే అక్కడ ఉచితంగా పరీక్షలు చేస్తామన్నారు. డాక్టర్లు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్, విజయకుమార్, నర్సింహులు, నారాయణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అన్ని విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

## రైతులతో సమావేశం

**మర్రిపాడు ,జూన్2ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో శుక్రవారం పిఎన్‌పల్లిలో జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ రైతులతో సమావేశం నిర్వహజంచారు. ఈసందర్భంగా గ్రామంలో హైలెవల్ కెనాల్ నిర్మా ణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలు సుకున్నారు. త్వరలో నష్టపరిహారం అందేలా చూడాలని కలెక్టర్‌ను రైతులు కోరారు. అనంతరం రైతులకు నష్టపరిహారం త్వరగా అందేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## బాలికల ఐటిఐ కళాశాలలో జి-20 భారత్ పక్షోత్సవాలు



**నెల్లూరు,జూన్2 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ప్రభుత్వ బాలికల పారిశ్రామిక శిక్షణాసంస్థ(ఐటిఐ) కళాశాలలో శుక్రవారం జి-20భారత్ పక్షోతవాలను ఘనంగా ప్రారంభిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె.రజియా పాల్గొని మాట్లాడారు. ఈనెల 15వరకు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా వ్యాసరచన, వృత్తినైపుణ్య, కెరియర్ కౌన్సిలింగ్, మెక్కల పెంపకం, స్వచ్ఛత, వాల్ పెయింటింగ్స్ వంటి కార్యక్రమాలు చేపట్టటం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థిలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో ఐటిఐ శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారిగా శివినగప్రసాద్



**వింజమూరు, జూన్2ప్రభాతవార్త:** వింజమూరు మండల వ్యవసాయాధికారిగా కె.శివనాగప్రసాద్ శుక్రవారం బాధ ్యతలు స్వీకరించారు. కారంచేడులో మండల వ్యవసాయాధికారిగా విధులు నిర్వహిస్తున్న శివనాగప్రసాద్ బదిలీల్లో భాగంగా వింజ మూరు ఎడి రామిరెడ్డినుండి ఎఒగా బాధ్యతలు శివనాగప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పూర్తిస్థాయిలో రైతులకు అందుబాటులో ఉంటూ వ్యవసాయ సాగు లో తోడ్పాటును అందిస్తాన న్నారు.

## నూతన ఎస్‌ఐగా కోటిరెడ్డి



**వింజమూరు,జూన్2ప్రభాతవార్త:** వింజమూరు ఎస్‌ఐగా కోటిరెడ్డి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మండలంలోని 12పం చాయతీల్లో ఉన్న హాబిటేషన్‌లను గుర్తించామని ప్రధానంగా సమస్యా త్మకం, అత్యంత సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించామని వారిటిపై దృష్టిసారిస్తామన్నారు. చట్టవ్యతిరేక పేటకాట, కోడిపందాలు , అక్రమ మద్యం అమ్మకాలు, అనుమతిలేని ఇసుక, మట్టి తవ్వకాలు, గంజాయి విక్రయాలు , నిషేదిత గుట్కా అమ్మకాలను ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేంది లేదన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్లు వాహనాలు నడపడం పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.